సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

శుక్రవారం
15 ఆగస్టు, 2025

సంపుటి: 21 సంచిక: 123
పేజీలు: 8 వెల: రూ.1











• ఎడిటోరియల్

# క్లౌడ్ బరస్ట్‌కు తాత.. మైక్రో బరస్ట్!

జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వారాలో క్లౌడ్ బరస్ట్ జరిగి 60 మంది మృతి చెందారు. జనావాసాలు కొట్టుకుపోయాయి. అంతకుముందు ఉత్తరాఖండ్‌లో జరిగిన క్లౌడ్‌బరస్ట్ ఒక గ్రామం మొత్తాన్ని ఊడ్చిపారేసింది. హైదరాబాద్‌లోనూ ఈమధ్యే కేవలం ఒక్క గంట వ్యవధిలో పది సె.మీ.పైగా కుంభవృష్టి కురవడాన్ని క్లౌడ్ బరస్ట్‌గానే చెబుతున్నారు. ప్రసిద్ధ శైవక్షేత్రం కేదార్‌నాథ్‌లో 2013లో క్లౌడ్‌బరస్ట్ సృష్టించిన విలయాన్ని ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేదు. ఈమధ్య కాలంలో భారీ వర్షాలు, తుపానులు కాకుండా క్లౌడ్ బరస్ట్ అనేది ఎక్కువగా వినిపిస్తోంది.. వణికిస్తోంది. క్లౌడ్ బరస్ట్ అంటే మేఘ విస్ఫోటనం. కాలుష్యం పెరిగిపోయి సముద్ర ఉష్ణోగ్రతలు, నీటిమట్టాలు పెరగడం, కర్బన ఉద్గారాలు పేరుకుపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతిని సహజ వాతావరణం గతి తప్పుతోంది. ఫలితంగా అంతా కామ్‌గా ఉందనుకున్న చోట మేఘ విస్ఫోటం సంభవించి కళ్లు మూసి తెరిచేలోపు ఆకాశానికి చిల్లుపడుతోంది. మెరుపు వరదలు ముంచెత్తుతున్నాయి. నిమిషాల్లోనే పెను విధ్వంసం సృష్టించగల క్లౌడ్ బరస్టే వెన్నులో వణుకు పుట్టిస్తుంటే.. ఇప్పుడు దాన్ని మించి విధ్వంసం సృష్టించగల మైక్రో బరస్ట్ ప్రపంచ దేశాలను టెన్షన్‌కు గురిచేస్తోంది. సాధారణంగా అతి స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు కురవడాన్ని మేఘ విస్ఫోటం అంటారు. దీనివల్ల 20 నుంచి 30 చ.కి.మీ పరిధిలో గంటకు పది సెం.మీ వర్షపాతం నమోదవుతుంది. కానీ మైక్రో బరస్ట్ సంభవిస్తే.. మేఘంలోని శక్తివంతమైన ఉరుములతో కూడిన చల్లని గాలి అత్యంత బలమైన నిలువు ప్రవాహాన్ని భూమి వైపు తోసుకొస్తుంది. తనతో పాటు మేఘంలో ఉన్న నీటిని కూడా అత్యంత వేగంగా కిందకు లాగేస్తుంది. ఫలితంగా వర్షం చినుకుల్లా కాకుండా భారీ నీటి స్తంభంలా.. ఆకాశంలో ఉన్న ఏదో నది భూమిపైకి ప్రవహిస్తోందా అన్నట్లుగా ఉంటుంది. మేఘాలను తోసుకుంటూ వచ్చే గాలి ప్రవాహం భూమిని తాకినప్పుడు నక్షత్రాకారంలో అన్ని దిశలకు వ్యాపిస్తుంది. దీన్నే మైక్రో బరస్ట్ అంటారు. ఈ ప్రక్రియలో గంటకు 100–150 కి.మీ వేగంతో సుడిగాలులు వీస్తాయి. ప్రచండ తుపాను లేదా హరికేన్‌ను తలపించే ఈ గాలులు 5 నుంచి 15 నిమిషాలు మాత్రమే ఉన్నా.. చెట్లు, విద్యుత్ స్తంభాలు, భవనాలు, తదితర నిర్మాణాలను నేలమట్టం చేసి విధ్వంసం సృష్టిస్తాయి. విమానాలు టేకాఫ్ లేదా ల్యాండింగ్ సమయంలో మైక్రోబరస్ట్ సంభవిస్తే విమానాలు నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. మైక్రో బరస్ట్‌లోనూ డ్రై, వెట్ అని రెండు రకాలు ఉన్నాయి. డ్రై మైక్రో బరస్ట్‌లు వర్షపు నీరు భూమికి చేరకముందే ఆవిరైపోవడం వల్ల ఏర్పడతాయి. వెట్ మైక్రోబరస్ట్‌లు భారీ వర్షంతో కలిసి ఏర్పడతాయి. మైక్రోబరస్ట్ చూడటానికి టోర్నడోను తలపిస్తుంది. టోర్నడో ఏర్పడినప్పుడు గాలి సుడిగుండంలా తిరుగుతూ ఏర్పడిన చోటే నష్టాన్ని కలిగిస్తుంది. కానీ మైక్రోబరస్ట్ లో గాలి నేరుగా భూమిని చేరి అన్ని దిశలకు వ్యాపించడం వల్ల నష్టం తీవ్రత కూడా విస్తరిస్తుంది. మైక్రోబరస్ట్‌ను రాడార్లు వంటి సాధనాలు గుర్తించగలిగినా అవి ఏర్పడే వేగం కారణంగా ముందస్తు హెచ్చరికలు చేయడం కష్టం. మైక్రోబరస్ట్ కొత్త విపత్తు కాదు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నుంచే ఇటువంటివి సంభవిస్తున్నా.. చాలా తక్కువ ఉదంతాలే నమోదయ్యాయి. కానీ వాతావరణ కాలుష్యం తీవ్రంగా పెరిగిపోవడంతో ఇప్పుడు అవి ఎక్కువగా సంభవిస్తున్నాయి. 1983లో అమెరికాలోని మేరీల్యాండ్ ఆండ్రూస్ ఎయిర్ ఫోర్స్ బేస్‌లో అత్యంత శక్తివంతమైన మైక్రోబరస్ట్ నమోదైంది. ఆ సమయంలో గంటకు 240 కి.మీ. వేగంతో గాలి వీచింది. 1984లో అదే అమెరికాలోని సౌత్‌డకోటా రాష్ట్రంలో సంభవించిన మైక్రోబరస్ట్‌ను అత్యంత తీవ్రమైనదిగా పేర్కొంటారు. ఆ సమయంలో గంటకు 257 కి.మీ వేగంతో గాలి వీచినట్లు నమోదైంది. 2020లో పశ్చిమ ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో సంభవించిన మైక్రోబరస్ట్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ఇప్పటికీ వైరల్ అవుతుంటుంది. ఆకాశం నుంచి ఒక్కసారిగా నీరు సునామీలా భూమి పడే ఆ దృశ్యం చూసేవారినే భయపెడుతుంది. 2024లో టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో అరుదైన మైక్రో బరస్ట్ భారీ నష్టం తెచ్చిపెట్టింది. ఇటీవల మన దేశంలోనూ సంభవిస్తున్న కుంభవృష్టి, ఆకస్మిక వరదలకు మైక్రో బరస్టే కారణం కావచ్చన్న చర్చ జరుగుతోంది. దీనికి ఒకే ఒక్క పరిష్కారం.. వాతావరణాన్ని పరిరక్షించుకోవడమే. కాలుష్య కారకాలను విసర్జించి వాతావరణ సమతుల్యత సాధించకపోతే క్లౌడ్ బరస్ట్, మైక్రో బరస్ట్‌లే కాకుండా.. వాటి మించిన ఉత్పాతాలు పుట్టుకొచ్చి సర్వనాశనం చేస్తాయనడంలో సందేహంలేదు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రతీ ఒక్కరు దేశ భక్తి కలిగి ఉండాలని గురజాడ విద్యా సంస్థల అధినేత జి.వి. స్వామినాయుడు అన్నారు. విద్యా సంస్థల ప్రాంగణంలో స్వాతంత్రదినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి 'స్వాతంత్ర్య సముపార్జన, స్వేచ్ఛల కోసం మన పూర్వీకులు తన ప్రాణాలను అర్పించారన్నారు. వారి వారసులుగా ఆ స్ఫూర్తి, క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ఎన్‌సీసీ విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంయుక్త, కరస్పాండెన్స్ అంబటి రంగారావు, గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ కె.వి.వి. సత్యన్నారాయణ, మేజర్ మహేష్, గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి, మిగిలిన విద్యా సంస్థలు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు

## డీసీసీబీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

దండివీధిలో గల జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ శివాల సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను, విశిష్టతను బ్యాంకు సిబ్బందికి వివరించారు. అదే విధంగా నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మన శ్రీకాకుళం జిల్లా గొప్పతనాన్ని, విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధికారులు డి.వరప్రసాద్, జనరల్ మేనేజర్లు సింమ జగదీష్, ఎస్‌వి సత్యనారాయణ, డీజీఎం ఎస్.రమేష్, డీజిఎంలు జి.సునీల్, జిరామకృష్ణారావు, ఏజీఎంలు ఆర్‌కే భాస్కరరావు, బి.దశరథరామ్, బాబ్జిలు, బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





స్థానిక హయాతినగరంలో గల మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ గర్ల్స్ శ్రీకాకుళం ప్రిన్సిపల్ జి స్వరాజ్యలక్ష్మి గారి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్‌ల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం సంపాదించిన వ్యక్తుల గురించి పిల్లలకు వివరించారు. వివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు

– సత్యంన్యూస్, శ్రీకాకుళం

## శాంతాకళ్యాణ అనురాగ నిలయంలో..

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతాకల్యాణ అనురాగ నిలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు జెండా ఎగురవేసిన అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం పిల్లలకు ఒక పండగని, ప్రతీఒక్కరూ స్వాతంత్రదినోత్సవ ప్రాముఖ్యతను, అమరవీరుల కృషి, మహానీయుల త్యాగాలను తెలుసుకోవాలన్నారు. ఇందులో భాగంగా మహానీయుల చరిత, ఘనతలను పిల్లలకు వివరించి, శ్రీకాకుళం వజ్రోత్సవాల పరంపరను చిన్నారులకు తెలియజేశారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ పండుగను పురస్కరించుకొని అనురాగానిలయంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశామన్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కళ్యాణ్‌చక్రవర్తి, సాయి సుధాకర్, అనురాగ నిలయం నిర్వాహకులు, సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య జెండా ఎగిరింది

(సత్యంన్యూస్, ఆమదాలవలస)



ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో పులివెందుల అనే పేరు ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉందని, దశాబ్దాలుగా ఒకే రాజకీయ వంశం ఆధిపత్యం కొనసాగుతున్న ఈ నియోజకవర్గం, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో ఒక అప్రతీక్షిత ఫలితాన్ని చూసిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతా రెడ్డి విజయంతో, అక్కడి రాజకీయ గణితంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైందన్నారు. "స్వాతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందే పులివెందుల ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం లభించిందన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం రాజకీయ ప్రతిస్పందన మాత్రమే కాకుండా, ఆ ప్రాంతప్రజల రాజకీయ స్థితిని, రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. పులివెందుల అనగానే చాలామందికి గుర్తుకువచ్చే పేరు వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, గత రెండు దశాబ్దాలుగా ఈ నియోజకవర్గం వైకాపా, వారి కుటుంబానికి ఒక అజేయ కోటగా వారి అరాచకాలకు అక్కడ ప్రజాస్వామ్యం కూనీ అయిపోయిందన్నారు. ఇక్కడ ఎన్నికల్లో గతంలో ప్రత్యర్థి పార్టీలకు ఓట్లు వేసే అవకాశం కూడా దొరకలేదని తెలిపారు. లతారెడ్డి విజయం కేవలం ఒక జడ్పీటీసీ సీటు గెలుపు కాదని, ఇది పులివెందుల రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఫలితం, వైసీపీ ఏకపక్ష ఆధిపత్యానికి ఒక సవాల్‌గా నిలిచిందని, టీడీపీ కార్యకర్తలకు, కూటమి ప్రభుత్వానికి ఈ విజయం మానసిక బలం ఇచ్చిందన్నారు. ఇన్నాళ్లూ ఒకే పార్టీని చూస్తూ వచ్చిన ప్రజలు, ఈసారి భిన్నమైన నిర్ణయం తీసుకోవడం ఒక పెద్ద మార్పునకు సంకేతమన్నారు. ఈ విజయం రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మకతను జోడించిందన్నారు.

**రజినీకాంత్ సినిమాల్లో "కబాలి" తర్వాత ఆ రేంజ్ హైప్ ని సంతరించుకున్న చిత్రమిది. ప్రతి సినీ రంగం నుంచి ఒక ప్రముఖ నటుడితో అత్యంత భారీగా కనిపించిన ట్రైలర్, సూపర్ హిట్టైన "మోనిక.." పాట, వెరసి అంచనాలను బాగా పెంచిన చిత్రమిది. నాగార్జున ప్రీ రిలీజులో మాట్లాడుతూ "బాషా" కంటే ఎన్నో రెట్లు గొప్పగా ఉండబోయే చిత్రమని చెప్పడం, రజినీ మాట్లాడుతూ బాషాలో యాంటోనీ పాత్ర మాదిరిగా ఇందులో నాగార్జున పోషించిన సైమన్ పాత్ర గుర్తుండిపోతుందని చెప్పడం అంచనాలని ఇంకా పెంచాయి. ఇంతకీ ఆ అంచనాల స్థాయిలో ఈ సినిమా ఉందా? చూద్దాం.**

కథలోకి వెళితే రాజశేఖర్ (సత్యరాజ్) జంతుకళేబరాల్ని అత్యంత వేగవంతంగా బూడిద చేయగలిగే యంత్రాన్ని కనిపెడతాడు. దాని అవసరం సైమన్ (నాగర్జున) అనే క్రిమినల్‌కి ఏర్పడుతుంది. ఈ సైమన్ దగ్గర పని చేసే మరొక క్రిమినల్ దయాళ్ (షౌబిన్ సాహిర్). ఇంతకీ రాజశేఖర్ స్నేహితుడు దేవా (రజనీకాంత్). ముప్పై ఏళ్లుగా ఇద్దరి మధ్యనా గ్యాప్ వస్తుంది. ఒకరోజు రాజశేఖర్ చనిపోతాడు. అది తెలుసుకుని దేవా శవయాత్రకు వస్తాడు. రాజశేఖర్ కూతురు (శ్రుతి హాసన్) దేవాని అవమానించి వెళ్లిపోమంటుంది. ఆమె ఎందుకు అలా చేస్తుంది? దేవాకి రాజశేఖర్ తో ముప్పై ఏళ్ల గ్యాప్‌కి కారణమేంటి? రాజశేఖర్‌ని ఎవరు ఎందుకు హత్య చేసారు? అనే ప్రశ్నలతో కథ ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో తండ్రిలేని శ్రుతిహాసన్‌ని, ఆమె ఇద్దరి చెల్లెళ్లని దేవా కంటికి రెప్పగా కాపాడుకుంటూ ఉంటాడు. చివరికి సైమన్‌ని దేవా ఎలా తుదముట్టిస్తాడు అనేది తెరపై చూడాలి.

నాగార్జున సైమన్ పాత్రలో జీవించారు. అయితే రెఫెరెన్స్ పాయింట్‌గా "ఏనిమల్"లో బాబీ డియోల్ పాత్రని తీసుకున్నట్టు ఉంది. ఇంచుమించు ఆ కేరెక్టర్ స్టైల్‌ని ఇమిటేట్ చేసినట్టు అనిపించింది. ఈ తరహా స్టైలిష్ విలన్ పాత్రలకి నాగార్జున ట్రాన్స్ఫాం కావొచ్చు.

ఈ సినిమా ద్వారా నటులలో బాగా లాభపడిన వ్యక్తి షౌబిన్ సాహిర్. మంజుమల్ బాయ్స్‌లో అమాయకంగా కనిపించిన ఇతను ఇందులో విలన్‌గా చెలరేగిపోయాడు. మోనికా డ్యాన్సులో స్టెప్స్ కూడా వేసాడు. ఫహద్ ఫాజిల్ కి గట్టి పోటీని ఇవ్వగలిగే నటుడిగా కనిపిస్తున్నాడు.

సత్యరాజ్ కెరెక్టర్ నటుడిగా ఓకే. శ్రుతిహాసన్ దాదాపు డల్, సారో మొమెంట్స్ తోనే కనిపించింది. ఉపేంద్ర, అమీర్ ఖాన్ సీన్స్ వీక్‌గా ఉన్నాయి.

చివరిగా చెప్పాలంటే.. భారీ తారాగణం, భారీతనం తెర మీద చూడాలనుకునే వారిని ఈ చిత్రం నిరాశపరచదు. నాగార్జునని ఇలాంటి విలన్ గా చూడడం ఇష్టంలేని తెలుగు ప్రేక్షకులకి నచ్చకపోవచ్చు. యాక్షన్ సీన్స్‌లో అక్కడక్కడ సాంబారుతనం ఉన్నా సదరు డబ్బింగ్ చిత్రాలు చూసే అలవాటున్నవాళ్లకి పెద్దగా ఇబ్బంది అనిపించదు. నాగార్జున ఈ చిత్రం గురించి చెబుతూ బాషా కంటే గొప్పగా ఉంటుందన్నాడు. అంత రేంజైతే లేదు. ఆ స్థాయి అనుభూతినైతే కలిగించదు. ఒక తరం నాటి హీరోలున్నారని ఆ తరం ఆడియన్స్ హాలుకెళ్లి చూస్తే వాళ్లకెలా ఉంటుందో చెప్పడం కష్టం కానీ, నేటి తరం యంగ్ ఆడియన్స్ కి తగ్గట్టుగా మాత్రం తీసే ప్రయత్నం జరిగింది. మరీ అంచనాలు పెంచేసుకుని కాకుండా, హైప్‌ని చూసి ఏదేదో ఊహించేసుకోకుండా చూస్తే పైసా వసూల్ అనిపించవచ్చు. అయితే ఇంకా సరైన పాటలు ఉండుంటే పూర్తి స్థాయి రజనీ మార్క్ చిత్రమయ్యి, నటుడిగా ఆయన 50వ సంవత్సరానికి నిండైన ట్రీట్ అయ్యుండేది.

- గ్రేటాంధ్ర సౌజన్యంతో...

స్నేహం, ప్రతీకారం, బాధ్యత లాంటి అంశాలతో రజనీకాంత్ కేరక్టర్ డిజైన్ చేయబడింది. కథ ఉందా అంటే ఉంది.. చాలా పెద్ద కథ. రకరకాల కేరెక్టర్స్ వస్తూ ఉంటాయి. అయితే ఈ సినిమా చూడాల్సింది టిపికల్ రజనీకాంత్ మార్క్ స్టైలిష్ పర్ఫార్మెన్స్ ని చూడడానికే. ప్రథమార్థం చాలా స్పీడ్‌గా పరుగెట్టినట్టు అనిపిస్తుంది. దానికి ప్రధాన కారణం రజనీ స్టైల్, షౌబిన్ సాహిర్, నాగార్జునల గతంలో చూడని అభినయం, డైలాగ్స్. ఇంటర్వల్ బ్లాక్ కూడా ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థం కూడా కథలో పట్టుంది కానీ, కొంత డ్రాగ్ అయిన ఫీలిగొస్తుంది. ఎక్కడో అక్కడ కత్తెర వేసి కనీసం 10 నిమిషాలు తగ్గించినా బాగుండేది. డ్రాగ్ అయినట్టు అనిపించినా మరీ భరించలేనంత బోరేమీ కొట్టదు. కాసేపు హాలు బయటికెళ్లొస్తే ఏదైనా లింక్ మిస్సౌతామేమో అనిపించే విధంగా అయితే నడిచింది. కాసేపు కనిపించే 1980ల నాటి వింటేజ్ రజనీకాంత్ గెటప్ చాలా కన్విన్సింగ్ గా ఉంది. హాలీవుడ్ చిత్రం "ఎక్స్పెండబుల్స్" లో లాగ ఉపేంద్ర ఒక ఫైట్ సీక్వెన్స్ తో ఎంట్రీ ఇచ్చి చివరి వరకూ ఉండడం, క్లైమాక్స్ లో వచ్చే అమీర్ ఖాన్ కి తన రేంజ్ కేరెక్టర్ ఇవ్వకపోవడంతో ఆ రెండు పాత్రలూ తేలిపోయాయి. నాగార్జునకి, షౌబిన్ కి ఇచ్చినంత కేరెక్టర్ ఈ ఇద్దరికీ ఇవ్వలేదు. రజనీకాంత్ ఇమేజ్ కి తగిన కథ, కథనం, యాక్షన్, సెంటిమెంటల్ సీన్లు పక్కా కమర్షియల్ ఫార్మేట్ లో ప్రెజెంట్ చేయడం బాగుంది. తన ఏజ్ తెలియనీయకుండా విగ్, మేకప్ కంటే ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్సుల్లో వేసే స్టెప్స్ గ్రేస్ఫుల్ గా ఉండి ఆయన సహజమైన వయసుకంటే కనీసం 20 ఏళ్లు తక్కువగా కనిపించారు. పైన చెప్పినట్టు వింటేజ్ లుక్ లో మరింత అలరించారు.

టెక్నికల్‌గా చూస్తే ఈ సినిమాకి ప్రధానమైన ఎసెట్ అనిరుధ్ సమకూర్చిన నేపథ్య సంగీతం. దాదాపు మూడు గంటల నిడివి ఉన్న ఈ చిత్రం బోర్ కొట్టకుండా కూర్చోబెట్టడానికి కారణం ఎలివేషన్స్ తో కూడిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్. కెమెరా పనితనం, ఇతర నిర్మాణ విలువలు బాగున్నాయి. ఎడిటింగ్ ఇంకాస్త పదునుగా ఉండాల్సింది. నిజానికి 2 గంటల 50 నిమిషాల వ్యవధిలో ముగిసిన ఈ చిత్రంలో కొంత కథని (సత్యరాజ్ పాత్రతో తనకు వచ్చిన 30 ఏళ్ల గ్యాప్ గురించి) రజనీకాంత్ పాత్ర డైలాగ్ రూపంలో చెప్పేయడం వల్లనే సాధ్యపడింది. ఆ చెప్పిన ఫ్లాష్ బ్యాక్ ట్రాక్ మొత్తం షూట్ చేసి పెట్టుంటే కనీసం ఇంకో 10 నిమిషాలు పెరిగేది.



## స్వాతంత్ర్య సమరంలో మహిళల పాత్ర అజరామరం

❖జేసీఐ శ్రీకాకుళం వ్యవస్థాపకులు డాక్టర్ జామి భీమశంకర్




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్వాతంత్ర్య పోరాట సమరంలో మహిళల పాత్ర అజరామరమని, ప్రముఖ విద్యావేత్త, వక్త, జేసీఐ శ్రీకాకుళం వ్యవస్థాపకులు డాక్టర్ జామి భీమశంకర్ అన్నారు. స్థానిక చైతన్య సహకార జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు జెహెచ్ఎఫ్ కూన అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న భీమశంకర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను పోరాటానికి అంకితం చేశారని, ఈ పోరులో పురుషుల సహకారం ఆదర్శప్రాయమైనప్పటికీ నాటి సమాజ మూస పద్ధతులను బద్దలుకొట్టి మరీ ధైర్యంగా ఉద్యమించిన మహిళామణుల చరిత అజరామరమని అన్నారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ మనం పీల్చే స్వేచ్ఛ వాయువుల వెనక ఎంతోమంది ప్రాణదానం ఉందని, స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారీ ఆ త్యాగధనులను గుర్తు చేసుకోవాల్సిందేనన్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తమ్మినేని ఉషరాణి, జేసీ స్వాతి, జేసీ మణిశర్మ, డాక్టర్ కృష్ణమోహన్, కోరాడ రమేష్, ఇతర సభ్యులు, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ♦తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు రూ.1,02,232 చేయూత
- ♦మాజీ సైనికులకు వాటర్ డిస్పెన్సర్ అందజేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)


పెద్దరెల్లి వీధిలోని మాజీ సైనికుల భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ.శైలజ జెండాను ఎగురవేయగా, మాజీ సైనికులు, వీర నారీమణులు, సైనిక సంక్షేమ సిబ్బంది జెండాకు వందనం చేశారు. ఇటీవల నరసన్నపేట మండలం దేవాది గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు మోహిని, యోగితలు తమ తల్లిదండ్రులను కోల్పోవడంతో అమ్మమ్మ తాతయ్యల సంరక్షణలో ఉన్నారని తెలుసుకుని రూ. 1,02,232 రూపాయలు సేకరించి, బాధితుల సుకన్య అకౌంట్‌లను పునరుద్ధరించి చెరో రూ.51,116 వేసి ఆ పుస్తకాలను అందజేశారు.

డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్‌మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం మాట్లాడుతూ తాము ఏదోవిధంగా సమాజానికి బాసటగా సాయం చేస్తున్నామన్నారు. జిల్లాలో మాజీ సైనికులను, వీరనారీమణులను గుర్తిస్తూ జవాన్ పార్క్‌ను ప్రభుత్వం డెవలప్ చేస్తున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సైనికులకు అవసరమైన వాటర్ డిస్పెన్సర్‌ను యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ శ్రీకాకుళం రీజినల్ హెడ్ పైడి రాజా తమ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు ఫోరం ఉపాధ్యక్షులు ఎస్.జోగినాయుడు, డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీసు మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం చైర్మన్ విశ్రాంత గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ పి.మురళీధరరావు, హానరరీ ప్రెసిడెంటు తర్ర కృష్ణారావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎస్.రామక్రిష్ణ, కోశాధికారి ఎం.సింహాచలం, స్పోక్స్ పర్సన్ కె.కన్నారావు, లీగల్ అడ్వైజర్ పైడి విశ్వేశ్వరరావు, క్యాంటీన్ మేనేజర్ పప్పల గోవిందరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బి.రాంబాబు, డి.వాసుదేవరావు, పి.శ్రీనివాసరావు, జి.రామారావు, ధవళ వరాహ నరసింహులు, ఎన్.లక్ష్మీనారాయణ, ఎం.రాములు, ఎ.వి.జగన్మోహన్‌రావు, కె.అప్పారావు, సిహెచ్ రామారావు, ఎం.నాగభూషణరావు, ఎస్.అప్పలసూరి, టి.శ్రీను, బలివాడ సురేష్, బి.వి.నారాయణ, కె.జగ్గమ్మ, జి.అమ్మన్నమ్మ, పి.పద్మావతి, ఎ.లక్ష్మి, పి.అన్నపూర్ణ, సైనిక సంక్షేమ సిబ్బంది సువ్వారి ఈశ్వరరావు, బెండి సుధాకర్, భైరి మురళి, దుంపల శాంతమ్మ, జిల్లా నలువైపుల నుంచి మాజీ సైనికులు, వీరనారీమణులు పాల్గొన్నారు.

## జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ విద్యాసంస్థల విద్యార్థులు దేశభక్తి జానపద గీతాలు, నృత్యాలు, నాటికలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. పీఎన్ కాలనీలోని ఎన్‌సీఎస్ పాఠశాల విద్యార్థులు ఆపరేషన్ సింధూర్‌పై ప్రదర్శించిన సమైక్య భారతం (60 మంది) నృత్య ప్రదర్శన దేశభక్తి స్ఫూర్తిని రేకెత్తించింది. ఆర్‌సీఎం లయోలా విద్యార్థులు ప్రదర్శించిన సమోనమో భారతాంబే (25 మంది) ప్రదర్శన ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన జయతు జయతు భారతం (20 మంది) సుందర నృత్య నాటిక అలరించింది. ఐటిడిఎ పోస్టు మెట్రిక్ హాస్టల్ - విద్యార్థులు (12 మంది) జానపద ధింసా నృత్యం ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. గార కేజీబీవీ విద్యార్థులు (80 మంది) దేశం మనదే అనే సమూహక నృత్యం ప్రదర్శించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అరసవిల్లి బాలసదనం విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రూప్ డ్యాన్స్ కాంపిటేషన్‌లో డ్యాన్స్ మాస్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో న్యూ సెంట్రల్ స్కూల్ టీం మొదటి బహుమతి సాధించింది. ఆ గ్రూప్‌లో 9వ తరగతి చదువుతున్న బుడుమూరు సాయి నందిని నిహారికను మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.



## డబ్బీరు వాసు మిత్రబృందం రక్తదానం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రక్తదానం ఆనందాన్నిచ్చిందని శ్రీకాకుళం జిల్లా శిష్టకరణసంఘం అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలిలోని పీజే నాయుడు రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో వాసు మిత్రబృందం బృందం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణాలు నిలిపే మిత్రులు దొరకటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. లయన్ పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంచి కార్యక్రమం చేయాలనే ఆలోచన గొప్పదని, సామాజిక బాధ్యతతో ఆలోచించి రక్తదానం చేసిన వాసు బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రక్తదాతలను రక్తనిధి కేంద్ర నిర్వాహకులు డాక్టర్ పీజే నాయుడు, వాసు, పొన్నాడ రవికుమార్, జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు హనుమంతు సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ మెట్ట సుధాకర్‌లు జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు, వాసు మిత్రబృందం, రక్తనిధి కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మెగాస్టార్ అభిమానులు



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రముఖ సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా తొలిరోజు శుక్రవారం మెగాస్టార్ అభిమానులు మొక్కలు నాటారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు చింతామణి మహేష్ పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లాలో మెగాస్టార్ ఫ్యామిలీ అభిమానులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీనుతో పాటు ఇతర మెగా ఫ్యామిలీ అభిమానులు కలిసి ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం రోడ్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి కిరణ్ రెడ్డి, గజ్జల తేజ, విజయ్, పెయ్యల చంటి, గొర్ల చంటి, రాంచరణ్ యువశక్తి అధ్యక్షుడు తైక్వాండో గౌతం, హేమంత్ ఖాన్, శ్రీకాకుళం జిల్లా అల్లు అర్జున్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తైక్వాండో నవీన్, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, వరుణ్ తేజ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ, శివ, జై శ్రీరామ్, అభిమానులు పాల్గొన్నారు.

# పులివెందుల కోట అన్‌బీటబుల్ కాదు!

- ✔ వైఎస్ కుటుంబానికి అడ్డగోలుగా అండనివ్వలేదు
- ✔ వారిని ఓడించిన సందర్భాలు కూడా ఉన్నాయి
- ✔ పంచాయతీ ఎన్నికల్లో తొలిసారి రాజారెడ్డి దంపతుల ఓటమి
- ✔ 1996 లోక్‌సభ ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టపోయిన వైఎస్ఆర్
- ✔ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి పరాజయం
- ✔ తాజాగా జెడ్పీటీసీ స్థానం పరాధీనం



వైఎస్ రాజారెడ్డి



వైఎస్ వివేకానందరెడ్డి



లతారెడ్డి

డి.వి.రమణ, సత్యం ప్రత్యేక ప్రతినిధి

పులివెందులకు ముప్పయ్యేళ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చిందని తెలుగుదేశం శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. అధికార బలంతో టీడీపీ నేతలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో గెలిచామని జబ్బలు చరుచుకుంటున్నారని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు.

ఇక రాజకీయ విశ్లేషకులు.. రాజకీయ అవగాహన ఉన్న ప్రజలైతే.. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి అధికార పార్టీ వైకాపా హయాంలో కుప్పంలో ఎదురైన పరాజయానికి పులివెందులలో ఆ పార్టీని దెబ్బకొట్టడం ద్వారా తెలుగుదేశం బదులు తీర్చుకుందంటున్నారు. అన్నింటికీ మించి వైఎస్ కుటుంబానికి పెట్టని కోట.. అక్కడ వారి విజయం అన్‌బీటబుల్ అన్న వాదనను బ్రేక్ చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే కుప్పం మాదిరిగానే పులివెందుల వైఎస్ కుటుంబానికి రాజకీయంగా అండగా నిలుస్తుండటం వాస్తవమే అయినా అక్కడ ఆ కుటుంబం ఎప్పుడూ ఓడిపోలేదనడంలో మాత్రం వాస్తవం లేదని చరిత్ర చెబుతోంది. అయితే గతంలో వైఎస్, చంద్రబాబు రెండు పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రత్యర్థులుగా వ్యవహరించినా ఎప్పుడూ పరస్పరం తలపడలేదు. ప్రత్యర్థి కోటను జయించాలని పట్టదలతో ప్రయత్నించలేదు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ జోలికి పీసీసీ అధ్యక్షుడిగా, సీఎం ఉన్నప్పుడు కూడా వైఎస్ రాజశేఖరరెడ్డి వెళ్లలేదు. అలాగే పులివెందులలో పాగా వేయాలని చంద్రబాబు ఎప్పుడూ వ్యక్తిగతంగా టార్గెట్ చేయలేదు. దాంతో ఎవరి కోటలో వారు అన్‌బీటబుల్ అన్న అభిప్రాయం జనాల్లో నాటుకుపోయింది. కానీ వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ విషయంలో నేరుగా జగనే టార్గెట్ చేసినట్లు.. ఇప్పుడు పులివెందుల జెడ్పీటీసీ విషయంలో చంద్రబాబు టార్గెట్ చేసి విజయం సాధించారు. విజయం ఏ ఒక్కరి సొంతం కాదని నిరూపించారు. వైఎస్ కోట అని చెప్పుకొంటున్న పులివెందులలో ఆ కుటుంబ సభ్యులు ఓడిపోయిన పలు సందర్భాలు కూడా ఉన్నాయి.

### ఓటమితోనే ప్రస్థానం మొదలు

పులివెందులలో ప్రతి గడపా.. ప్రతి ఓటూ వైఎస్ కుటుంబానికే అంకితమని రాష్ట్ర ప్రజలు భావిస్తుంటారు. అయితే ఆ కుటుంబం అక్కడ అన్‌స్టాపబుల్ గానీ.. అన్‌బీటబుల్ గానీ కాదన్నది వాస్తవం. కాకపోతే ఎక్కువ సంఖ్యలో విజయాలు అందుకున్న ఘనత ఆ కుటుంబానిదే. కానీ ఓటమి చరిత్ర కూడా ఉంది. ఆ కుటుంబానికి ఆద్యుడైన వైఎస్ రాజారెడ్డే స్వయంగా పంచాయతీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. రాజారెడ్డి అంటే దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి తండ్రి, వైఎస్ జగన్‌కు స్వయానా తాత. ఆయన బతికున్నప్పుడు పులివెందులలో ఆయన రాజ్యాంగమే నడిచిందని ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తుంటుంది. అటువంటి రాజారెడ్డి 1970లో పులివెందుల పంచాయతీకి జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. ఆయనొక్కరే కాదు.. ఆయన సతీమణి సైతం పరాజయాన్ని చవిచూశారు. ఆ ఎన్నికల్లో రాజారెడ్డి, ఆయన సతీమణి చెరో వార్డు అధ్యక్ష పదవికి పోటీ చేశారు. రాజకీయాల్లో తమ తొలి ప్రయత్నాన్ని గెలిపించాలని ఆ దంపతులు ప్రచారం చేసినా.. ప్రజలు తిరస్కరించి, ఇద్దరినీ ఓడించారు.

### ఘనంగా ఎగిరిన పసుపు జెండా :

రాజారెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తనయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి 1978 అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా గెలిచారు. 1983లో రెండోసారి గెలిచారు. అయితే 1984లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కడప ఎంపీ సీటును తెలుగుదేశం గెలుచుకుంది. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డీఎన్ రెడ్డి 51.3 శాతం అంటే 332,915 ఓట్లతో అంటే సగానికంటే ఎక్కువ ఓట్లతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కందుల ఓబుల్‌రెడ్డి సుమారు 54 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో కడప లోక్‌సభ స్థానంలో భాగంగా ఉన్న పులి వెందుల అసెంబ్లీ సెగ్మెంట్‌లో కూడా టీడీపీకే మెజారిటీ రావడం విశేషం. అలా అప్పట్లోనే టీడీపీ వైఎస్ కోటను ఢీ కొట్టింది.

### వైఎస్ గెలిచినా ఓడినంత పనైంది!

పులివెందుల అసెంబ్లీ, కడప లోక్‌సభ స్థానాలు వైఎస్ కుటుంబానికి తద్వారా కాంగ్రెస్‌కు అప్పట్లో అడ్డాగా పేర్కొనేవారు. కానీ 1996 లోక్‌సభ ఎన్నికల్లో కడప ఎంపీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి దాదాపు ఓడినంత పనైంది. చివరికి చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గతంలోని లక్షల మెజారిటీలు పోయి.. కేవలం 5,435 ఓట్ల తేడాతో గెలిచి బయటపడ్డారు. అప్పట్లో కడప ఎస్పీగా ఉన్న ఉమేష్‌చంద్ర, కలెక్టర్‌గా ఉన్న వీణా ఈష్‌కు కడప లోక్‌సభ ఎన్నికను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అయితే కౌంటింగ్ సందర్భంగా తీవ్ర వివాదాల చోటు చేసుకున్నాయి. రౌండు రౌండుకూ ఆధిక్యతలు మారిపోతుండటం, దానిపై ప్రత్యర్థుల అభ్యంతరాలతో మళ్లీ లెక్కించాల్సి రావడం వంటి అవాంతరాలతో ఆ లోక్‌సభ ఓట్ల లెక్కింపు మారథాన్ పోటీలా సుమారు రెండు రోజులపాటు సాగి.. ఒక ప్రత్యేక చరిత్ర సృష్టించింది. చివరికి ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వైఎస్సార్‌కు 368,611 ఓట్లు రాగా టీడీపీ తరఫున పోటీ చేసిన కందుల రాజమోహన్‌రెడ్డికి 363,166 ఓట్లు వచ్చాయి. ఒక దశలో వైఎస్సార్ ఓటమి ఖాయమని అనుకున్నా.. ఆయన స్వల్ప మెజారిటీతో గట్టెక్కారు. ఆ ఎన్నికల్లోనూ పులివెందులలో తెలుగుదేశం పార్టీకి కాంగ్రెస్‌కు ధీటుగా ఓట్లు లభించాయి.

### వివేకా ఓటమి

వైకాపా ఆవిర్భావం తర్వాత 2017లో జరిగిన కడప జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున పోటీ చేసిన జగన్ బాబాయి, వైఎస్ సోదరుడైన వైఎస్ వివేకానంద రెడ్డి ఓటమి పాలయ్యారు. అనూహ్యంగా టీడీపీ నుంచి పోటీ చేసిన బీటెక్ రవి విజయం సాధించి ఎమ్మెల్సీ అయ్యారు. ఈ ఎన్నికల్లో కూడా పులివెందుల స్థానిక సంస్థల ఓటర్లు టీడీపీకి జై కొట్టారని చెబుతారు.

## జిల్లా కోర్టులో వైద్య శిబిరం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా జిల్లా కోర్టు భవనంలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. కోర్టు ఆవరణలో సిబ్బంది, కక్షిదారులు, న్యాయవాదులు సులభంగా వైద్యసేవలు పొందేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, మూడవ అదనపు జిల్లా జడ్జి సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, నాలుగో అదనపు జిల్లా జడ్జి ఎస్ఎం ఫణికుమార్, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## హిందీలో హయ్యస్ట్ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రిస్ట్‌వాచీలు బహుమతి



(సత్యంన్యూస్, నరసన్నపేట)


2024-25 సంవత్సరానికి పదో తరగతి హిందీలో హయ్యస్ట్ మార్క్స్ తెచ్చుకున్న ఐదుగురు విద్యార్థులకు ఇండిపెండెన్స్ డే సందర్భంగా రిస్ట్‌వాచీలను హిందీ ఉపాధ్యాయిని ఎస్‌టీపీ శిరీష బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా మడపం హైస్కూల్ హెచ్ఎం భారతి ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన హిందీ టీచర్‌ను అభినందించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు పాల్గొన్నారు.


కంచిపట్టు
(5000లకు పైగా డిజైన్స్)
ధర్మవరం పట్టు
(2500లకు పైగా డిజైన్స్)
మంగళగిరి పట్టు
(5000లకు పైగా డిజైన్స్)
ఉప్పాడ పట్టు
(2500లకు పైగా డిజైన్స్)
బెనారస్ పట్టు
(2500లకు పైగా డిజైన్స్)
కుబేర పట్టు
(5000లకు పైగా డిజైన్స్)
ఆర్‌గంజి పట్టు
(2000లకు పైగా డిజైన్స్)
కేటలాక్ శారీస్
(2000లకు పైగా డిజైన్స్)
శ్రావణ వైభవం
శ్రావణం ఫెస్టివల్ ఆఫర్
అన్ని ఆషాఢం ధరలకే
రూ.5000/- షాపింగ్ చేయండి..
వెండి కాయిన్ పొందండి.
శ్రీవారాహి సిల్క్స్
కృష్ణాపార్క్ దగ్గర, పాలకొండ రోడ్డు, శ్రీకాకుళం


BOOK NOW
SERENE
WOODS
మా ప్రత్యేకతలు
2వేల మంది ఒకేసారి భోజనం చేసేవిధంగా డైనింగ్ హాల్
అతి పెద్ద కల్యాణ వేదిక
అతి పెద్ద స్విమ్మింగ్ పూల్
బాక్స్ క్రికెట్
ఎగ్జిక్యూటివ్ అండ్ సూట్ రూమ్స్
హైజినిక్ కిచెన్
హైజినిక్ ఫుడ్ అవైలబుల్
అతి పెద్ద బ్యాంక్వెట్ హాల్
కిట్టీ, బర్త్‌డే పార్టీలకు ప్రత్యేకమైన సౌకర్యం
ప్రత్యేకమైన ప్రీమియం
మినీ థియేటర్
శ్రీకాకుళం నగరానికి 5 కిలోమీటర్ల దూరంలో..
అధునాతన హంగులతో అందరికీ అందుబాటు ధరల్లో
SERENE WOODS
SERENE WOODS
CONVENTIONS
ఉదయ్‌కిరణ్: 91009 34455, 91600 93335
కింతలిమిల్లు జంక్షన్ దగ్గర

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు స్ఫూర్తిగా

# సూపర్ సిక్స్ పథకాలు




❖రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు స్ఫూర్తిగా సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ పతాకం ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా, డీఎస్సీ టీచర్ల నియామకాలు, దీపం-2, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, చేనేత ఉచిత విద్యుత్ పథకాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించటం చారిత్రాత్మకమని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు పంటరుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, కిసాన్ డ్రోన్లు, ఆధునిక యంత్ర పరికరాలను భారీ రాయితీతో అందజేస్తూ, పశుసంవర్ధక రంగంలో పశుగ్రాసం, పశు బీమా, మొబైల్ వెటర్నరీ క్లినిక్స్, గోకులాల నిర్మాణం వంటి కార్యక్రమాలతో ఆదాయాన్ని పెంచుతున్నామని వివరించారు. ఉద్యానవన పంటలు, వాణిజ్య పంటల విస్తరణ, సూక్ష్మ నీటిపారుదల పథకాల ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో కృషిచేస్తున్నామని చెప్పారు. మత్స్యరంగంలో సముద్ర తీర మత్స్యకార గ్రామాల అభివృద్ధి, ఆర్టిఫిషియల్ రీఫ్స్, పడవలు, వలలు, సముద్రపు నాచు పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టి, మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. జలవనరుల శాఖ ద్వారా వంశధార, నాగావళి ప్రాజెక్టులు, చిన్న నీటిపారుదల పథకాలతో 4.55 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో తల్లికి వందనం, మన బడి-మన భవిష్యత్తు, మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్, మెగా డీఎస్సీ నియామకాలతో పాటు పాఠశాలలకు ఆధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య రంగంలో ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ కింద ఆరోగ్య బీమా పరిమితిని రూ.25 లక్షలకు పెంచి, 108, 104 అంబులెన్స్ సేవలు, డయాలసిస్ సెంటర్లు, ప్రసూతి సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని వివరించారు. మహిళా సాధికారత, యువత ఉపాధి, వెనుకబడిన వర్గాల అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన, పౌరసరఫరాలు, పారిశుధ్య కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా 75 ఏళ్ల వజ్రోత్సవాలు, అరసవల్లి రథసప్తమి, కోటబొమ్మాళి జాతరలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి ఘనంగా నిర్వహించడం, పర్యాటక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ, జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్, డీఆర్వో వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎన్.ఈశ్వరరావు, బగ్గు రమణ మూర్తి, జిల్లా అధి కారులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన

# సీఎం చంద్రబాబు, పవన్, లోకేశ్

**మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభం**

(సత్యంన్యూస్, అమరావతి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉండవల్లి గుహల వద్ద నుంచి తాడేపల్లి, కనకదుర్గ వారధి మీదుగా విజయవాడ సిటీ టెర్మినల్ వరకు చంద్రబాబు, పవన్, లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఆర్టీసీ బస్సులో వెళ్లారు. సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు. అడుగడుగునా మంగళహారతులతో మహిళలు ఘనస్వాగతం పలికారు. బస్సు వెళ్లే మార్గంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు బాణసంచా కాల్చారు. డీజే, తీన్మార్ డ్యాన్సులతో సందడి చేశారు. ప్రతి సెంటర్‌లో థాంక్యూ సీఎం సర్ అంటూ మహిళలు నినాదాలు చేశారు.



# త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యం



**సత్యంన్యూస్, శ్రీకాకుళం**

త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యమని ఠాగూర్ పాఠశాల డైరెక్టర్ సాలిహుండం రవికుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని ఠాగూర్ పాఠశాలలో జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా రవికుమార్, ప్రిన్సిపాల్ బెహరా శ్రీదేవి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీకాకుళం జిల్లా వజ్రోత్సవాలకు సంబంధించిన విశేషాలను వివరించారు. అనంతరం ఖోఖో, క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తిరంగా బాండ్స్‌ని ఉపాధ్యాయులు కట్టారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ పి.సత్తిబాబు, వైస్ ప్రిన్సిపాల్ దివకల చూడామణి, లావణ్య, ఎలిమెంట్రీ హైస్కూల్ ఇన్‌ఛార్జిలు రాజేశ్వరి, సీతారాం, ఉపాధ్యాయులు రోజా, సునీత, హరిత, సూర్యకుమారి, రాజ్యలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన రంగవల్లులు, నృత్యాలు, దేశభక్తి గీతాలు అలరించాయి. 78 మంది విద్యార్థుల చేతి ముద్రలు, 75 మంది విద్యార్థుల బొటన వేలితో రూపొందించిన ఇండియా, శ్రీకాకుళం జిల్లా చిత్రపటాలు ఆకర్షించాయి.




79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గొంటివీధి సచివాలయం వద్ద టీడీపీ ఎస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి, 16వ డివిజన్ ఇన్‌ఛార్జి సవలాపురపు వెంకటరమణమాదిగ, సవలాపురపు లక్ష్మి, సచివాలయం సెక్రటరీ కిషోర్ చేతుల మీదగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. క్విజ్, ప్రసంగం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. **- సత్యంన్యూస్, శ్రీకాకుళం**




స్థానిక ఏడురోడ్ల జంక్షన్ దరిలోని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్స్ కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించిన న్యాయమూర్తి కర్రి శివరామకృష్ణ. ఈ కార్యక్రమంలో బెంచ్‌కోర్టు సిబ్బంది, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

**- సత్యంన్యూస్, శ్రీకాకుళం**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక 20వ డివిజన్ పరిధిలో పలుచోట్ల టీడీపీ నాయకులు ఇప్పిలి తిరుమలరావు, కెల్ల కిశోర్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ స్థలాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**- సత్యంన్యూస్, శ్రీకాకుళం**




# డోస్ సరిపోలేదు!

**టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడైన జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్లో అరంగేట్రం చేసి న చిత్రం.. వార్-2. హృతిక్ రోషన్-టైగర్ ష్రాఫ్ కలయికలో బ్లాక్ బస్టర్ అయిన 'వార్'కు ఇది సీక్వెల్. ఈసారి హృతిక్ తో తారక్ జతకట్టాడు. అగ్ర నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేశాడు. ఈ రోజే భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముం దుకు వచ్చిన 'వార్-2'.. ఆ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.**

ఒకవైపు బాలీవుడ్ సూపర్ స్టార్.. ఇంకోవైపు టాలీవుడ్ సూపర్‌స్టార్.. ఇలాంటి హీరోలున్న సినిమాలో విలన్లు ఎంత బలంగా ఉండాలి? కానీ ఖలీల్ నెట్వర్క్ అంటూ వివిధ దేశాలకు చెందిన మాఫియా డాన్లను మొదట్లో పెద్ద బిల్డప్‌తో చూపిస్తారు కానీ.. వాళ్లు హాట్ లైన్లోకి వచ్చి స్క్రీన్ల మీద చేసే హడావుడి తప్ప ఏమీ ఉండదు. ఇండియాకు వ్యతిరేకంగా వాళ్లు చేసే కుట్రలన్నీ కృత్రిమంగా.. నమ్మశక్యం కాని విధంగా అనిపిస్తాయి. విలన్లు బలంగా అనిపించి.. వాళ్లు ఏదో చేయబోతుంటే ఒక టెన్షన్ పుట్టాలి ప్రేక్షకుల్లో. అప్పుడు హీరోలు రంగంలోకి దిగి సాహసాలు చేస్తే మజా వస్తుంది. కానీ విలన్ల సెటప్పే చాలా కృత్రిమంగా అనిపించడం వల్ల ఏం జరిగినా ప్రేక్షకుల్లో పెద్దగా చలనం కనిపించదు. 'వార్-2'లో ప్రేక్షకులను ఎంగేజ్ చేసేవి యాక్షన్ ఘట్టాలు మాత్రమే. హీరోల ఇంట్రడక్షన్ సీక్వెన్సులు రెండూ ఆకట్టుకుంటాయి. వాళ్లిద్దరి తొలి ఫేసాఫ్ సీన్ కూడా బాగా డిజైన్ చేశారు. కొంచెం అతిశయంగా అనిపించినప్పటికీ.. అది ఎంగేజ్ చేస్తుంది. ఎన్టీఆర్ పాత్రకు సంబంధించిన ట్విస్టుతో ఇంటర్వెల్ ఓకే అనిపిస్తుంది.

సాంకేతిక వర్గం: టెక్నికల్ గా 'వార్-2' యశ్ రాజ్ ఫిలిమ్స్ ప్రమాణాలకు తగ్గట్లు లేదు. సినిమా మీద భారీగానే ఖర్చు పెట్టినట్లు అనిపించినా.. విజువల్ ఎఫెక్ట్స్ చాలా చోట్ల ఆడ్ గా అనిపిస్తాయి. యాక్షన్ ఘట్టాల్లో భారీతనం ఉన్నా నమ్మశక్యంగా అనిపించవు. ప్రీతమ్ సంగీతం సోసోగా సాగింది. సినిమాలో కిక్కిచ్చే పాటలు లేవు. నేపథ్య సంగీతం ప్రేక్షకుల్లో జోష్ తీసుకురాలేకపోయింది. బెంజమిన్ జాస్పర్ ఛాయాగ్రహణం పర్వాలేదు. నిర్మాత ఆదిత్య చోప్రానే అందించిన కథలో పొటెన్షియాలిటీ ఉన్నా.. దానికి శ్రీధర్ రాఘనవన్ ఆసక్తికర స్క్రీన్ ప్లే జోడించలేకపోయాడు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలోనూ మెరుపులు కొరవడ్డాయి. 'వార్'లో సిద్దార్థ్ ఆనంద్ తీసుకొచ్చిన ఔట్ పుట్ కు.. 'వార్-2'లో అయాన్ పనితనానికి చాలా తేడా ఉంది. సినిమాలో కీలకమైన ట్విస్టులను సైతం అయాన్ సరిగా ప్రెజెంట్ చేయలేకపోయాడు. తన నరేషన్ బోరింగ్‌గా సాగింది.

**కథ: 'రా'లో టాప్ ఏజెంట్ అయిన కబీర్ (హృతిక్ రోషన్).. ఇండియాకు వ్యతిరేకంగా పని చేసే ప్రమాదకర ఖలీల్ నెట్వర్క్ ను నాశనం చేయడం కోసం 'రా' చీఫ్ లూత్రా (అశుతోష్ రాణా) ఆదేశాల మేరకు దేశద్రోహిగా ముద్ర వేయించుకుని ఆ నెట్వర్క్ లో భాగం అవుతాడు. కబీర్ చేసిన కొన్ని మిషన్లు చూసి ఇంప్రెస్ అయి అతణ్ని తమ నెట్వర్క్ లోకి తీసుకుంటుంది ఖలీల్ గ్యాంగ్. ఐతే ఈ క్రమంలో తన గురువు అయిన లూత్రానే కబీర్ చంపాల్సి వస్తుంది. దీంతో లూత్రా కూతురు కావ్య (కియారా అద్వాణీ) కబీర్ మీద పగబడుతుంది. ఇంతలో 'రా'లోకి కొత్తగా వచ్చిన విక్రమ్ (జూనియర్ ఎన్టీఆర్)తో కలిసి కావ్య కబీర్ ను టార్గెట్ చేస్తుంది. కానీ కబీర్ వీళ్లకు చిక్కడు. కొన్ని పరిణామాల తర్వాత విక్రమ్ మీద నమ్మకంతో తాను చేస్తున్న మిషన్ వెనుక అసలు నిజాన్ని కబీర్ చెబుతాడు. కానీ అతడికి విక్రమ్ పెద్ద షాక్ ఇస్తాడు. ఆ షాకేంటి.. ఇంతకీ విక్రమ్ నేపథ్యమేంటి.. కబీర్ తో అతడికున్న సంబంధమేంటి? కబీర్-విక్రమ్ మధ్య జరిగిన పోరులో చివరికి ఎవరు గెలిచారు.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.**

**కథనం-విశ్లేషణ:**

ఇండియాలో స్పై సినిమాలు అనగానే అందరికీ యశ్ రాజ్ ఫిలిమ్సే గుర్తుకు వస్తుంది. ప్రత్యేకంగా 'స్పై యూనివర్స్' అని ఒక పేరు పెట్టి ఒకే జానర్లో చాలా ఏళ్ల నుంచి సినిమాలు తీస్తూ పోతోంది ఆ సంస్థ. ఏక్ థా టైగర్.. టైగర్ జిందా హై.. టైగర్-3.. వార్.. పఠాన్.. ఇలా ఈ యూనివర్స్ నుంచి చాలా సినిమాలే వచ్చాయి. యశ్ రాజ్ వాళ్లను చూసి వేరే నిర్మాణ సంస్థలు కూడా ఈ తరహా సినిమాలు తీయడం మొదలుపెట్టాయి. కానీ ఒక దశ దాటాక ఈ కథలు జనాలకు మొహం మొత్తేశాయి. అన్ని స్టోరీలు.. వాటిలోని లీడ్ క్యారెక్టర్లు.. అవతల విలన్లు.. ఒకే రకంగా కనిపించడం మొదలుపెట్టారు. అలాంటపుడు మళ్లీ ఈ జానర్లో ఓ సినిమా వస్తోందంటే.. జనాలు ముందే కథ-ముఖ్య పాత్రలు ఎలా ఉంటాయో ఒక అంచనాకు వచ్చేస్తారు. ఆ అంచనాలకు భిన్నంగా.. ఏదైనా కొత్తగా.. వాళ్లను మెస్మరైజ్ చేసేలా ఏదైనా చేస్తేనే ప్రేక్షకులను మెప్పించడానికి అవకాశముంటుంది. కానీ 'వార్-2' టీం ఆ ప్రయత్నంలో విజయవంతం కాలేకపోయింది. టాలీవుడ్ నుంచి జూనియర్ ఎన్టీఆర్ లాంటి పెద్ద స్టార్‌ను తీసుకొచ్చి స్పై యూనివర్స్‌లో భాగం చేయడం బాగానే ఉంది కానీ..తన పొటెన్షియాలిటీకి తగ్గ పాత్రను క్రియేట్ చేయడంలో అయాన్ ముఖర్జీ అండ్ కో ఫెయిలైంది.

ఇక 'వార్'లో వావ్ అనిపించిన కబీర్ పాత్రను అయినా సరిగా వాడుకున్నారా అంటే అదీ లేదు. విజయవంతమైన సినిమాకు సీక్వెల్.. ఇద్దరు తిరుగులేని హీరోలు.. కావాల్సినంత బడ్జెట్.. ప్రేక్షకుల్లో అమితాసక్తి.. ఇన్ని సానుకూలాంశాలు ఉన్నా అయాన్ ముఖర్జీ ఉపయోగించుకోలేకపోయాడు. 'వార్-2' రూపంలో ఒక సాధారణమైన స్పై మూవీని అందించాడు.

కేవలం భారీతనం.. కళ్లు చెదిరే యాక్షన్ ఘట్టాలు ఉన్నంత మాత్రాన యాక్షన్ సినిమాలు విజయవంతం అయిపోవు. అవి ఆకర్షణ అవుతాయి తప్ప.. సినిమాను ముందుకు నడిపించలేవు. ఒక యాక్షన్ ఘట్టం రావడానికి ముందు సరైన బిల్డప్ ఉంటేనే అది ఇవ్వాల్సిన కిక్కు ఇస్తుంది. అందులోనూ ఇద్దరు హీరోలు తలపడుతున్నపుడు బిల్డప్ ఎలా ఉండాలి.. దాని వెనుక ఎమోషన్ ఎలా ఉండాలి? కానీ 'వార్-2'లో హృతిక్ రోషన్-ఎన్టీఆర్ రక్తాలు చిందేలా కొట్టుకుంటున్నా రవ్వంత కూడా ఎమోషన్ ఉండదు. ఆ ఫైట్ కు ముందు ఉండాల్సిన బిల్డప్పే సరిగా లేదు. అసలు ఇద్దరు హీరోలు బద్ధ శత్రువులు కావడానికి.. ఒకరినొకరు అంతలా ఢీకొట్టడానికి కూడా బలమైన కారణం కనిపించదు. ఎన్టీఆర్ పాత్రకు నెగెటివ్ షేడ్స్ ఆపాదించడం బాగున్నా.. అంతటి మాస్ ఇమేజ్ ఉన్న హీరోను విలన్ని చేయలేక.. అదే సమయంలో పూర్తి స్థాయి హీరోగానూ చూపించలేక.. ఈ మీమాంసలో దాన్ని ఎటూ కాకుండా తయారు చేసిపెట్టినట్లు అనిపిస్తుంది. హీరోలిద్దరూ కుర్రాళ్లుగా ఉండగా వాళ్ల మధ్య నడిపించిన ఫ్లాష్‌బ్యాక్ సినిమాకు పెద్ద మైనస్. తన మిత్రుడి మీద.. అలాగే దేశం మీద విక్రమ్ (ఎన్టీఆర్) పాత్ర పగ పెంచుకోవడానికి కారణాలను బలంగా చూపించలేకపోయారు. ఇక హృతిక్ చేసిన కబీర్ పాత్ర అయితే దిశా నిర్దేశం లేకుండా సాగుతుంది. తన మీద దేశద్రోహి ముద్ర వేయించుకుని విలన్ల నెట్వర్క్ లోకి వెళ్లిన కబీర్.. అక్కడ ఏం సాధించాడు అంటే ఏమీ కనిపించదు. అతను ఏమీ చేయకుండానే తన ఐడెంటిటీ బయటపడిపోతుంది. ఇక ఆ పాత్ర పరమార్థం ఏంటో రచయితలు-దర్శకులకే తెలియాలి.

ప్రథమార్ధం ఓ మోస్తరుగా అనిపించినా.. ద్వితీయార్ధంలో మాత్రం గ్రాఫ్ పడుతూ పోతుంది. పతాక సన్నివేశాలను మినహాయిస్తే సెకండాఫ్ బోరింగే. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే.. థ్రిల్లింగ్ మూమెంట్స్ లేకపోవడం సినిమాకు మైనస్. యాక్షన్ ఘట్టాల్లో భారీతనం బాగున్నా.. అవి కొంచెం నమ్మశక్యంగా ఉండేలా చూసుకోవాల్సింది. వీఎఫెక్స్ సరిగా కుదరలేదు. కథ.. పాత్రల పరంగా కొత్తదనం కనిపించకపోవడం 'వార్-2'కు ప్రతికూలం అయ్యాయి. యశ్ రాజ్ ఫిలిమ్స్ స్పై సినిమాలంటే.. ఇలాగే కదా ఉంటాయి.. కొత్తేముంది అనే మొనాటనస్ ఫీలింగ్ ను ఇప్పటికే కొన్ని సినిమాలు కలిగించాయి. ఈ సినిమాతో అది మరింత పెరుగుతుంది. భారీ యాక్షన్ ఘట్టాలు.. ఎన్టీఆర్ పెర్ఫామెన్స్ కోసం 'వార్-2'పై ఒక లుక్కేయొచ్చు కానీ.. దీని మీద ఉన్న అంచనాలను అందుకునే సినిమా అయితే కాదిది.

**- తుపాకి.కామ్ సౌజన్యంతో...**

**నటీనటులు:** జూనియర్ ఎన్టీఆర్ కు బాలీవుడ్ అరంగేట్రంలో సరైన పాత్ర దక్కలేదు. నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర కాబట్టి వెరైటీగా ఉంటుందని తారక్ ట్రై చేసి ఉండొచ్చు. ఆ పాత్రకు తగ్గట్లు అతను లుక్ మార్చుకున్నాడు. దాన్ని పండించడానికి ఎఫర్ట్ పెట్టాడు. క్యారెక్టర్ ఎసెన్స్ తెలిసేలా హావభావాలను సరిగానే పలికించాడు. కానీ విక్రమ్ పాత్రను సరిగా తీర్చిదిద్దకపోవడం.. బలమైన డైలాగులు కూడా పడకపోవడంతో ఎన్టీఆర్ కష్టం ఫలించలేదు. హృతిక్ రోషన్ కబీర్ పాత్రలో ఎప్పట్లాగే మెప్పించాడు. తన లుక్.. స్క్రీన్ ప్రెజెన్స్ అదిరిపోయాయి. కానీ 'వార్' తరహాలో కబీర్ పాత్ర ఇందులో ఎలివేట్ కాలేదు. కథానాయిక కియారా అద్వానీకి కథలో కీలకమైన పాత్రే దక్కింది. ఒక పాటలో ఆమె అందాలు ఆరబోసి కుర్రాళ్లను అలరించింది. పెర్ఫామెన్స్ పరంగా చెప్పుకోవడానికేమీ లేదు. యాక్షన్ ఘట్టాల్లో ఆమె బాగానే చేసింది. అనిల్ కపూర్.. అశుతోష్ రాణా సహాయ పాత్రల్లో ఓకే అనిపించారు. గులాటి అనే విలన్ పాత్ర చేసిన నటుడు.. ఇద్దరు స్టార్ల ముందు ఆనలేదు. అతడి నటన కూడా తేలిపోయింది.

# పత్రికా రంగం నిబద్ధత
# బడా మీడియా పాత్ర







**యావత్ ప్రజాస్వామ్యానికి కీలకమైన అంశాలకు సంబంధించిన సమగ్ర పరిశీలన, పరిశోధన కోణాలు రాహుల్‌గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పరిశోధక పాత్రికేయులకు కనిపిస్తాయి. ఎన్నికలు స్వేచ్ఛగా పారదర్శకంగానూ జరగడమే ప్రజాస్వామ్యానికి ఆరోగ్య దాయకం. ఆగస్టు 7న రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సమావేశంలో అత్యున్నత స్థాయిలో చట్టబద్ధత ముసుగు వేసుకుంటున్న వ్యవస్థీకృత అవినీతిని బట్టబయలు చేశారు. ఈ ఆరోపణలకు ప్రాతిపదికగా విశ్వసనీయమైన సమాచారం, స్పష్టమైన ప్రతిపాదనలు, వ్యక్తీకరణలు గాంధీ మాటల్లో, ఆయన చూపించిన ప్రజెంటేషన్‌లో ఉన్నాయి. ఈ చర్చలో ఓ విషయం స్పష్టం అయ్యింది. అదేంటంటే, బెంగళూరు పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఉన్న మహదేవ్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎక్కువ మొత్తంలో అవకతవకలు జరిగాయి.**

కేవలం ఈ ఒక్క నియోజవర్గంలోనే లక్ష అక్రమ ఓట్లు తారసపడ్డాయి. మహదేవ్‌పురలో గెలుపొందటానికి కావలసిన పథకాన్ని బీజేపీ సిద్ధం చేసుకున్నట్లు దీనివల్ల తేటతెల్లం అయ్యింది. అసలు విషయం వదిలేసి **అల్పాహారం కోసం ఆబగా ఎదురుచూసిన విలేకరులకు.. లక్ష మంది అక్రమ ఓటర్లు అన్న మాటే పరుగులు తీయించాలి. ఈ వాస్తవాల వెలుగులో విలేకరులు, వార్తా సంస్థలు తమ మేధో మథనానికి పదునుపెట్టాలి. దేశంలో మారుమూల ఒకచోట జరిగినా మోసమే ఇంత భారీ స్థాయిలో ఉంటే, ఇటు వంటి వ్యూహాలు దేశవ్యాప్తంగా అమలుజరిగి ఉన్నట్లయితే, దాని ప్రమాదకర పర్యవసానాలు ఇంకా ఎంత తీవ్రంగా ఉంటాయి? సమావేశం పూర్తయిన తర్వాత హాజరైన విలేకరులు లేచి నిలబడ్డారు, ఆవలించారు. ఆ తర్వాత పక్కనే ఎదురుచూస్తున్న ఫలహారం వైపు పరుగులు తీశారు. అంతే తప్ప ఇంత పెద్ద వార్తను ఎలా కథనంగా మార్చాలి? ఎటువంటి శీర్షికలు ఎంచుకోవాలి? అన్న దిశగా చర్చలు లేవు.** అభిప్రాయాలు, వ్యక్తీకరణలు లేవు. వీక్షకులు, పాఠకుల ముందు ఏదో ఒకటి వల్లెవేయడానికి సిద్ధపడిపోయారు.

ప్రస్తుతం చుట్టూ ఉన్న మీడియా సంస్థలు బాకాలుగా ఎలా మారాయన్నది తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత విషయాలను పరిశీలిస్తే సరిపోతుంది.

**కేథరిన్ ది గ్రేట్ మహారాణిని మెప్పించడం కోసం ఆ దేశ సైన్యాధినేత గ్రిగొరి పోటెంకిన్ ఓ వ్యూహాన్ని పన్నుతాడు. సమకాలీన రష్యాలో దుర్భర గ్రామీణ జీవితాలను మహారాణి కంటపడకుండా చేయడానికి సైన్యాధినేత బ్రహ్మాండమైన రహదారిని నిర్మిస్తాడు. దాంతో దేశమంతా సస్యశ్యామలంగా ఉంది అనుకుంటుందా మహారాణి.**

మన చుట్టూ అపారమైన వార్తా ప్రపంచం విస్తరించి ఉంది. ప్రేక్షకులను ఆకట్టుకునేలా మాట్లాడే యాంకర్లు, న్యూస్ రీడర్లు, నిత్యం జరిగే ఇష్టాగోష్టులు, ప్రతిభాపాటవాలు కలిగిన వారితో విశ్లేషణలు అన్ని కనిపిస్తూనే ఉంటాయి. కానీ ఇందులో ఏదీ వాస్తవానికి దగ్గరగా ఉండదు. గ్రిగొరి పోటెంకిన్ సృష్టించిన నకిలీ సస్యశ్యామలత్వమే కనిపిస్తుంది.

**ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత వార్తా సంస్థల స్పందన..**

మన కోసం వండి వార్చే పోటెంకిన్ వ్యవస్థలో అంతర్భాగమైన సమాచార వనరుల మీద మాత్రమే ఈ వార్త సంస్థలన్నీ ఆధారపడ్డాయి. ఎన్ఐ లాంటి వార్తా సంస్థలు, బీజేపీ ఐటి సెల్‌లు అలా పోటేంకిన్ తరహా వార్తలను వండి వారుస్తూ ఉంటాయి. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ ముగిసిన కాసేపటికి బీజేపీ ప్రముఖుల నుంచి వెలువడిన అద్భుతమైన మాటలు విని, చదివి చూడవలసిందే. వెలుగుచూసిన వాస్తవాలపై దుమ్మెత్తిపోయడానికి రవిశంకర్ ప్రసాద్, సంబిత్ పాత్ర లాంటి వాళ్లు ఎలాను ఉండనే ఉన్నారు.

సాయంత్రం టీవీ చర్చల్లోనూ, తెల్లారి పత్రికల్లోనూ కనిపించిన వినిపించిన వ్యాఖ్యానం ఒకటే. 'ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైనది అదే', 'ఎన్నికల సంఘం చర్చలకు పిలుస్తోంది. అయినా కావాలనే పార్లమెంటు నిర్వహణకు అవంతరాలు కల్పిస్తున్నారు' 'బాధ్యతారహితం, దేశద్రోహం' వంటి మాటలే వార్తలుగా చలామణి అవుతున్నాయి. మరికొంతమంది దూకుడుగా 'ఆయన అబద్దాలకోరు, అబద్ధాలు ఆడటం కాంగ్రెస్ సంస్కృతి' అంటూ ఆరోపిస్తున్నారు.

ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే, ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రాహుల్‌గాంధీ చర్చకు పెట్టిన విషయాలను లోతుగా పరిశీలించడానికి, విశ్లేషించడానికి విముఖత చూపించటం. తప్పుడు వార్తలను ఉద్ధృతం చేయటం రెండవ అంశం. ఆజ్‌తక్ ఒక వార్తను ప్రచురించింది. ఎన్నికల సంఘం వెబ్సైట్‌లో ఉన్న వివరాలు ఫ్యాక్ట్ చెక్ చేస్తే, రాహుల్ గాంధీ ఆరోపణలకు ఆధారాలు లేవని పేర్కొన్నది. వెంటనే ఆ వార్తను, సోకాల్డ్ వార్తా సంస్థల వెబ్సైట్లు పత్రికల్లో వైరల్ అయ్యింది. బీజేపీ సోషల్ మీడియా విభాగం కూడా ఈ తరహా వార్తలను విస్తృతంగా వ్యాపించేలా చేస్తుంది, చూస్తుంది.

ప్రతిభావంతులైన ఫ్యాక్ట్ చెక్కర్స్ ఈ మోసపూరిత ఫ్యాక్ట్ చెక్‌లోని విషయాలను బట్టబయలు చేసేంత వరకు ఈ వ్యాఖ్యానాలు చలామణి అవుతూనే ఉన్నాయి. ఇక మూడో అంశం టాకింగ్ పాయింట్స్ గురించి. రాహుల్‌గాంధీ చెప్తున్న విషయాలు ప్రమాణం చేసి, ప్రమాణ పత్రం సమర్పించి చెప్తే, తగు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తప్పులు బయటకు తీసిన వారిని ప్రమాణం చేయమని కోరటం పారదర్శకం కాదు. ఓ రకమైన బెదిరింపు మాత్రమే.

లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు లేవనెత్తిన అంశాలలో, లోతుపాతులు పరిశీలించి దేశానికి భరోసా ఇచ్చే విధంగా స్పందించాల్సిన ఎన్నికల సంఘం ఈ విధంగా ఎల గీసి బరిలోకి దిగిన విధంగా వ్యవహరించటం ఎన్నికల సంఘం దురుద్దేశాలను వెల్లడిస్తోంది. కానీ ప్రైమ్ టైం వార్తా కథనాల్లో ఎన్నికల సంఘం విసిరిన ప్రతి సవాలే కీలకంగా చర్చనీయాంశం అయింది. రాహుల్ గాంధీ విధివిధానాలు పాటించడం లేదన్న అభిప్రాయాన్ని దేశవ్యాప్తంగా కల్పించడానికి ప్రైమ్ టైం చర్చలు ప్రయత్నించాయి. మర్నాడు పత్రికల్లో వచ్చిన ప్రధాన శీర్షికలు కూడా ఎన్నికల సంఘం వాదనకే మొగ్గు చూపాయి. ఓ పత్రిక అయితే ఏకంగా ప్రమాణ పత్రం అందజేస్తారా, లేక ఆరోపణలు ఉపసంహరించుకుంటారా అని సవాలు విసిరింది.

ఇక నాలుగో అంశం టీవీ చర్చలలో కనిపించిన ధోరణులు. లేవనెత్తిన అంశాలు పస లేనివని చెప్పడానికి మాత్రమే ప్రతి టీవీ చర్చలోను విమర్శకులు ప్రాధాన్యతనిచ్చారు. పత్రికల్లో వచ్చిన ప్రధాన శీర్షికలలో రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలపై స్పందించిన తీరులో ఈ ధోరణి కనిపిస్తుంది. రాహుల్ గాంధీ ఎత్తుకున్న ఓట్ల దొంగల రాగం కాంగ్రెస్‌కే నష్టం కలిగించిందని టైమ్స్ నౌ నిర్ధారిస్తే, ఆటంబాంబా లేక పొగ బాంబాని, బాంబా లేక హడావిడా అని ఇండియా టుడే వ్యాఖ్యానించింది.

ఇక ఐదో అంశం, ఒకటో అరో మినహాయింపులు తప్ప ప్రధాన పత్రికలన్నీ రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉన్న పలువురు వ్యక్తులు ప్రధాన మీడియా మోసపూరిత వైఖరి పట్ల అప్రమత్తంగా వ్యవహరించారు. తరుణ్ గౌతమ్ అనే అతను మర్నాడు పత్రికల ప్రధాన శీర్షికలను ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ దైనిక్ జాగరణ్, అమర్ ఉజాల వంటి పత్రికలు కనీసం రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన విషయాలకు స్థానమే కల్పించలేదు అన్న విషయాన్ని బహిర్గతం చేశారు.

“ అల్పాహారం కోసం ఆబగా ఎదురుచూసిన విలేకరులకు.. లక్ష మంది అక్రమ ఓటర్లు అన్న మాటే పరుగులు తీయించాలి. ఈ వాస్తవాల వెలుగులో విలేకరులు, వార్తా సంస్థలు తమ మేధో మథనానికి పదును పెట్టాలి. దేశంలో మారుమూల ఒకచోట జరిగినా మోసమే ఇంత భారీ స్థాయిలో ఉంటే, ఇటు వంటి వ్యూహాలు దేశవ్యాప్తంగా అమలుజరిగి ఉన్నట్లయితే, దాని ప్రమాదకర పర్యవసానాలు ఇంకా ఎంత తీవ్రంగా ఉంటాయి? ”

ఈ మొత్తం వ్యవహారంలో కనిపించేది ఏంటంటే, పౌర సమాజం నుంచి రాజకీయ రంగం నుంచి తలెత్తుతున్న ప్రశ్నలకు రాజ్యాంగబద్ధమైన సాధికారిక సంస్థగా స్పందించాల్సిన ఎన్నికల సంఘం ఒక రాజకీయ పార్టీలాగా స్పందించిందని ఒక రాజకీయ వ్యాఖ్యాత విశ్లేషించటం ముఖ్యమైన పరిణామం.

ఇదిలా ఉండగా, కుహనా మీడియా సాధ్యమైన అన్ని ప్రయత్నాలలో రాహుల్ గాంధీని కించపరిచే విధంగా వ్యవహరించడమే కాక ఎన్నికల సంఘం వైఫల్యాలను గుర్తించ నిరాకరించే విధంగా వ్యవహరించింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే మిర్రర్, ఇండియా టుడే విలేకరులు 80 మంది ఓటర్లకు నివాసంగా ఉన్న చిన్న గదిని ప్రత్యక్షంగా సందర్శించారు. రాహుల్ గాంధీ దేశం ముందుంచిన విషయాలు వాస్తవమైనవేనని ధృవీకరించారు. ఈ పత్రికల విలేకరులు తమంతట తామే చొరవగా వెళ్లారా లేక న్యూస్ లాండ్రీ, న్యూస్ మినిట్ వంటి పత్రికల ప్రతినిధులతో వెళ్లారా?

**కొండూరి వీరయ్య, ది వైర్ కోసం..**

## అరసవిల్లి హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక




**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

అరసవల్లి మున్సిపల్ హైస్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సదాశివుని శంకరరావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరిగింది. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్‌పర్సన్ పి.సంతోషికుమారి జాతీయ పతాకావిష్కరణ చేశారు. వార్డు ఇంచార్జ్ ఉంగటి రమణ, సభాధ్యక్షులు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శంకరరావు, పాఠశాల సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు ఆర్. అన్నాజీరావు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు పి.సత్యఇందు, ఎస్.ధరణి, పి.సాయిప్రియ తదితరులు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతపై ప్రసంగించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు పైడి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కె.సౌమ్యగాయత్రి, పి.రమణకుమారి, డి.సుజావాణి, పి.దేవి, టి.ధనలక్ష్మి, ఎ.ఉన్నీషా బేగం, చాడ శ్రీనివాస్, టివి రమణమూర్తి, ఆర్.అన్నాజీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు చైర్‌పర్సన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిధులు రాయిపల్లి అర్జున్, సింహప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాకర్స్ గవర్నర్ మురళీధర్‌కు సేవా పురస్కారం

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్-102 జిల్లా గవర్నర్ కొంక్యాన మురళీధర్‌కు సేవా పురస్కారం లభించింది. ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, నడికుదిటి ఈశ్వరరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని శుక్రవారం ఆయన అందుకున్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు చైర్మన్‌గా చేసిన కార్యక్రమాలు, స్వాతంత్ర్య సమర యోధులు, దేశంలో పేరొందిన నేతల పేరిట విగ్రహాల ఆవిష్కరణ లాంటి కార్యక్రమాలు మురళీధర్ చేపట్టారు. నాలుగు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మురళీధర్ జిల్లా యంత్రాంగం నుంచి పురస్కారం లభించడం పట్ల వివిధ రంగాల ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు హర్షం ప్రకటించారు.



## సైనికులకు ఘన సన్మానం



**(సత్యంన్యూస్, నరసన్నపేట)**

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నరసన్నపేట ఎక్స్ సర్వీస్‌మెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 84 మంది వివిధ హోదాల్లో రిటైరైన సైనికులకు దుశ్శాలువ కప్పి, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు తంగుడు రత్నకుమార్, కార్యదర్శి పొట్నూరు రమేష్, ట్రెజీరర్ కాసిన రమేష్, డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ, సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు దొంకాన రమేష్, కార్యదర్శి దుప్పట్ల మురళి, కోశాధికారి పంగ లక్ష్మణరావు ప్రసంగించారు. ఇదేవిధంగా టెన్త్, ఇంటర్, ఎంసెట్, నీట్ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మెరిట్ స్టూడెంట్స్‌కు, వారి తల్లిదండ్రులకు సైనికుల సంఘ పెద్దలు సన్మానించారు. ఇందులో భాగంగా సైనికులు లయన్స్ క్లబ్‌కు జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.

## శాఖా గ్రంథాలయంలో జెండావందనం

**(సత్యంన్యూస్, లావేరు)**

లావేరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సీనియర్ సిటిజన్ వీరభద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల జీవిత చరిత్రల గురించి విద్యార్థులకు తెలియజేశారు. వ్యాసరచన, క్విజ్, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు గ్రంథాలయం తరఫున బహుమతుల అందజేశారు. తొలుత విద్యార్థులతో ఇండిపెండెన్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ జె.రమేష్, గ్రంథాలయ సహాయకులు వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.















డ్రైవర్లు కావలెను
సాయిప్రియ ట్రావెల్స్
శ్రీకాకుళంలో పనిచేయుటకు
డ్రైవర్లు కావలెను
కనీసం 2 నుండి 3 సంవత్సరాల
అనుభవం కావలెను
CONTACT
9440001447, 8341163666

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ప్రముఖ సామాజికవేత్త సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉన్న క్రిస్టల్ ప్యాలెస్ భవనం వద్ద స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుంచి భారతదేశాన్ని విముక్తి కలిగించేందుకు మహనీయుల చేసిన పోరాటాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తితో మెలగాలని చెప్పారు. తోటివారికి సాయపడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు.



## దేశాన్ని కాపాడుకోవడం మన బాధ్యత

(సత్యంన్యూస్, నరసన్నపేట)

ఎందరో స్వతంత్ర సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛ స్వతంత్రమని, దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు, పోలాకి జెడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వైకాపా కార్యాలయంలో శుక్రవారం ఆయన పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఎందరో వీరుల త్యాగాలను ఆయన కొనియాడారు. మన దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీజీ, వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరంగి మురళీధర్, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ రామారావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కోరాడ చంద్రభూషణ గుప్త, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు ధర్మాన జగన్, మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పాగోటి గోవింద, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు యాబాజి రమేష్, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్లు బూరెల్ల శంకర్, కనపల శేఖర్‌రావు, ఎంపీటీసీలు నేతింటి రాజేశ్వరరావు, నాగవంశం డేవిడ్ వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథన్ శర్మ, రఘు పాత్రుని శ్రీధర్, అందవరం పాపారావుతోపాటు వైకాపా నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 17వ డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

17వ డివిజన్లలో మున్సిపల్ కార్పోరేషన్ బాలికొన్నత పాఠశాల, ఇప్పిలివీధి సచివాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 17వ డివిజన్ ఇంచార్జ్ బస్వా రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. స్థానిక శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి లక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగాయి ఎస్ఎంసీ చైర్మన్ జె.సంతోషి, బస్వా రాజేష్‌రెడ్డిలు పాల్గొని పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని విద్యలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ సంజీవ్, 18వ వార్డు ఇన్‌చార్జ్ సీహెచ్ గోవిందరావు, సిహెచ్ రమేష్‌బాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.గోవిందరావు, ఎస్.వి.మధుబాబు, ఎ.ఉష, డి.అచ్యుతరావు, బి.తారాబాయి, బి.నిర్మల, టి.మమత, ఎ.భాగ్యలక్ష్మి, కె.నిర్మల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అభయం ఫుడ్ బ్యాంక్

(సత్యంన్యూస్, టెక్కలి)

టెక్కలిలో ఆకలితో అలమటించే అభాగ్యుల కొరకు అభయం యువజన సేవా సంఘం వారు స్థాపించిన అభయం ఫుడ్ బ్యాంక్ మూడు వసంతాలు పూర్తిచేసుకుని నాల్గవ వసంతం లోకి అడుగుపెట్టిందని అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిత్యాన్నదాన కార్యక్రమం అనేది దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగుతుందని ఈ మూడేళ్లలో ఈ ఫుడ్ బ్యాంక్ కొరకు సుమారు 22 లక్షల రూపాయలు ఖర్చు అయిందని, ఇంతటి మహత్కార్యానికి సహకరించిన అన్నదాతలందరికీ అభయం యువజన సేవా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. దీనిలో భాగంగా శుక్రవారం అన్నదాత అయిన అనిత,విలియమ్స్ దంపతులు తన కుమార్తె అశ్విత చేతులమీదుగా అన్నదానం చేశారు. నిత్యం సరైన సమయానికి ఆహార పదార్థాలు అందిస్తున్న కార్మికులకు సంఘ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు యన్ సింహాచలం, అద్దాల వీరభద్రాచారి, ధర్మవరపు పూర్ణాచారి, జగదీష్ పోరిడ పాల్గొన్నారు




## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు రెళ్ళ సురేష్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నగర అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం జనగణమన గీతాల పనచేసి ఆనాటి స్వాతంత్ర సంగ్రామం గురించి పోరాటం చేసిన యోధుల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గాదం మహేశ్, అంబటి కృష్ణ, కొత్తకోట్ల సింహాద్రినాయుడు, బసవ షణ్ముఖరావు, లఖినేని సాయిరాం, కొత్తకోట్ల లక్ష్మి, మామిడి సత్య నారాయణ, దాలయ్య, ఈశ్వరి, కవిటి గోపాలకృష్ణ, తెంబూరు మధు, ఇజ్జురోతు రమణ తదితరులు పాల్గొన్నారు.

### దేశమంటే మతం కాదు..

## దేశమంటే భారతీయులు..

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం నియోజకవర్గ కిష్టప్పపేట గ్రామంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ జెండా ఎగురవేసి స్వేచ్ఛగా ఎగురుతూ, రెపరెపలాడుతున్న మువ్వనల జెండాకు వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశమంటే మతం కాదని, దేశమంటే భారతీయులని, స్వాతంత్రదినోత్సవం మనందరి పండగని తెలిపారు. మతాలకు, కులాలకు అతీతంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని, మహనీయులు పోరాడి తెచ్చిన దేశంలో కల్మషం లేని, మనసున్న జనులమన్నారు. అందులోనూ శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక స్థానముందని, ఇందులో భాగంగా శ్రీకాకుళంలో వజ్రోత్సవాన్ని అంగరంగవైభవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని, భావితరానికి దిక్సూచిగా, స్ఫూర్తిదాయకంగా సిద్దమవ్వాలన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కిష్టప్పపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు, గ్రామ పెద్దలు,మండల టీడీపీ అధ్యక్ష బృందం, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే



**సత్యం ఐటీ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్‌లో మేఘ విస్ఫోటం (క్లౌడ్‌బరస్ట్) విలయం సృష్టించిన విషయం తెలిసిందే. అక్కడ సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఆకస్మిక వరదలతో 60 మంది ప్రాణాలు కోల్పోగా, 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనలో 500 మందికి పైగా గల్లంతైనట్లు అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

'కిశ్త్‌వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్‌బరస్ట్‌లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా. కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు. ఇది తీవ్ర విషాదకరమైన క్షణం' అన్నారు. గతేడాది అక్టోబర్‌లో జమ్మూకశ్మీర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒమర్ అబ్దుల్లా ప్రసంగించారు. ఈ విపత్తులో ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

జమ్మూకశ్మీర్ కొండల్లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) బీభత్సం సృష్టించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై విరుచుకుపడింది. ఒక్కసారిగా వచ్చిపడిన ఆకస్మిక వరదతో 60 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసి తనతో మాట్లాడారని, ఘటనా స్థలంలో పరిస్థితులు, కొనసాగుతోన్న సహాయక చర్యల గురించి ఆయనకు వివరించానని సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఈ క్లౌడ్ బరస్ట్‌తో నష్టపోయిన వారికి సహకారం అందించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు, ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక ఆపరేషన్ కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, సైన్యం, స్థానిక వాలంటీర్లు సైతం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలితం "స్వేచ్ఛ స్వాతంత్ర్యం"

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

మహనీయుల త్యాగఫలితమే భారతదేశమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ మండలం, కిష్టప్పపేట, శ్రీకాకుళం స్థానిక మున్సిపల్ కార్యక్రమంలో మువ్వన్నెల జాతీయజెండాను ఎగురవేసి, జెండా వందనం చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవం, శ్రీకాకుళం వజ్రోత్సవాలలో భాగంగా ప్రతీ ఇంటిపై మువ్వనల జెండా స్వేచ్ఛగా ఎగురుతున్నాయని, దేశ పౌరునిగా, నియోజకవర్గ శాసనసభ్యులుగా ఆనందంగా ఉందన్నారు. ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు కష్టఫలితమే భారతదేశమని, శ్రీకాకుళం జిల్లా ఏర్పడటంతో నగర సమరయోధులు త్యాగాలతో ఈరోజు అంగరంగవైభవంగా వజ్రోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. అందరికీ మంచి రోజులు వస్తున్నాయని, రాష్ట్రాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగం కావాలన్నారు. జిల్లా అభివృద్ధిలో శ్రీకాకుళం మున్సిపల్ శాఖాధికారులు, ముఖ్యంగా సుందరనగరంగా ఉంచటంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టనివన్నారు. రాత్రనక, పగలనక, ఎండనక, వాననక వారు చేస్తున్న సేవలకు ఎంత చెప్పినా తక్కువేనని కొనియాడారు. విధి నిర్వహణలో భాగంగా ఆరోగ్యాన్ని సైతం పక్కన పెట్టి, ఎక్కువ సమయం కనిపించని సేవలు చేస్తున్నారని, ఆరోగ్యంతోపాటు, సరైన సమయానికి ఆహారాన్ని తీసుకోవాలని, నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచటంతోనే అందరూ స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు. కార్యక్రమంలో కిష్టప్పపేట అధికారులు, విద్యార్థులు, మండల అధ్యక్ష బృందం, మున్సిపల్ కమీషనర్, నగర అధ్యక్ష బృందం, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




'సత్యం'లో ప్రకటనల కొరకు సంప్రదించండి
8019 221 221

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక చంపా గల్లివీధి సచివాలయం పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగురు వేసి శుభాకాంక్షలు తెలుపుకున్నామని మాజీ కౌన్సిలర్, డివిజన్ ఇంచార్జ్, రాష్ట్ర తూర్పు కాపు సాధికారత డైరెక్టర్ పాండ్రంకి శంకర్ తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు పరిధిలోని ప్రజలు, స్వర్ణకార నాయకులు పాల్గొని వార్డు ఇంచార్జ్ పాండ్రంకి శంకర్‌ను ఘనంగా సన్మానించారు.

**– సత్యంన్యూస్, శ్రీకాకుళం**






స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగారెడ్డి కిల్లిపాలెం పాఠశాలలో శుక్రవారం పతాకావిష్కరణ చేశారు. పాటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డి రమణమూర్తి, విద్యా కమిటీ చైర్పర్సన్ ఎం.ప్రభావతి, ప్రధానోపాధ్యాయులు చౌదరి రవీంద్ర, ఉపాధ్యాయుని శ్రీ గౌరీ, భాగ్యలక్ష్మి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

**– సత్యంన్యూస్, శ్రీకాకుళం**

## శర్వాణిలో "స్వాతంత్ర్యదినోత్సవ" వేడుకలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

నగరంలోని అరసవల్లి రోడ్ లో గల 'శర్వాణి విద్యాలయ'లో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శర్వాణి విద్యాసంస్థ పూర్వ విద్యార్థి డాక్టర్ భైరి సతీష్ ముఖ్యఅతిథిగా, మరో పూర్వవిద్యార్థిని, ఆలిండియా సివిల్స్ ర్యాంకర్ డాక్టర్ రావాడ సాయిమోహినిమానస విశిష్ట అతిథిగా విచ్చేసి సంయుక్తంగా పతాకావిష్కరణ చేశారు. భైరి సతీష్ మాట్లాడుతూ కుల, మత, వర్ణ భేదాలు లేకుండా యావద్భారతదేశమంతటా జరుపుకునే ఈ స్వాతంత్ర్య దినోత్సవం ఎందరో అమరవీరుల పోరాట ఫలితమని, దీన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత నేటి విద్యార్థులపై ఉందన్నారు. భావిభారత పౌరులైన విద్యార్థులు ఎందరో మహానుభావులు అందించిన స్వాతంత్ర్య అమృతఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతికి, దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా ప్రతిఒక్కరు తమ విధులను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. అనంతరం విశిష్ట అతిథి డాక్టర్ ఆర్.ఎస్.ఎం.మానస మాట్లాడుతూ నవతరం సమాజంలో ఆదర్శంగా బ్రతకాలని, రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరు గౌరవించాలని, ప్రపంచంలోనే అత్యంత యువరక్తం కలిగిన దేశం మన భారతదేశమని, ప్రతి ఒక్కరు స్వంత లాభం కొంత మానుకొని గాంధీజీ కలలుగన్న స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని, దేశ సౌభాగ్యానికి, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలవడమే కాకుండా, స్వాతంత్ర్య సమరయోధుల జీవితవిశేషాలు గురించి తెలుసుకొని వారి స్ఫూర్తితో సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సంస్థ కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు మాట్లాడుతూ దేశం మనకేమిచ్చిందని ఆలోచించే కంటె దేశానికి మనమేమిచ్చామన్నదే ముఖ్యమని, భారత



దేశ ఔన్నత్యానికి వెన్నెముక యువకులేనని, అందుకే సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఆకాంక్షల మేరకు బాణ్ణ వెంకటేష్, ఆర్.ఎస్.ఎమ్. మానస, భైరి సతీష్ వంటి ఎందరో ఐ.ఏ.ఎస్.లు, ఐ.పి.ఎస్.లు, డాక్టర్లు, ఇంజనీర్లను సమాజానికి అందించడంలో శర్వాణి సంస్థ కీలకపాత్ర వహిస్తుందని, తద్వారా దేశానికి సేవ చేస్తుందని పేర్కొన్నారు. హెడ్మిస్ట్రెస్ డాక్టర్ కె.రేఖ మాట్లాడుతూ మనం బాధ్యతతో ప్రవర్తించాలని, దేశంపట్ల, ప్రజల పట్ల సేవానిరతి కలిగి ఉండాలని కోరారు. అప్పుడే సాధించిన స్వాతంత్ర్యానికి సార్థకతన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అందరిని అలరించాయి. ఇస్కాన్ కల్చరల్ ఫెస్ట్ నేపథ్యంలో నిర్వహించబడిన వకృత్త్వపు పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, డ్రాయింగ్ పోటీలలో బి.హెచ్.ఆర్.సి వారు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో, వ్యాసరచన పోటీలలో, పాఠశాలలో నిర్వహించిన ఖోఖో, క్రికెట్లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐతమ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్థానిక ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించుకున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల యాజమాన్య సభ్యులు చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం ఎలా వచ్చింది, స్వాతంత్ర్యోద్యమ పోరాట యోధుల త్యాగాలు, జాతీయ జెండా ఆవిష్కరణ, మూడు రంగులు, అశోక్ చక్రం విశిష్టత గూర్చి వివరించారు. సాంకేతికవిద్య "ఆవశ్యకత భారత్‌కు ప్రపంచ దేశాల్లో ఉన్న గుర్తింపు, మానవవనరుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఐతమ్ కళాశాల యాజమాన్యం వ్యక్తి నిర్మాణానికి, సమాజ నిర్మాణానికి, దేశ నిర్మాణానికి విద్యార్థి దశనుండే తీసుకుంటున్న చర్యల గూర్చి, కల్పిస్తున్న మౌళిక వసతుల గూర్చి పేర్కొంటూ వీటిని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ పౌరుడూ దేశభక్తి, నిజాయితీతోపాటుగా కష్టించి పనిచేసే తత్వాన్నికూడా అలవర్చుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది అందజేసిన గౌరవ వందనాన్ని చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావుతో పాటు యాజమాన్య సభ్యులు స్వీకరించారు. ఐతమ్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ టి. నాగశేషు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, డీన్లు, అసోసియేట్ డీన్లు, డాక్టర్ డి. విష్ణుమూర్తి, డాక్టర్ ఎం.జయమన్మదరావు, ఢీన్ అండ్ స్టూడెంట్ ఎఫైర్ డి.శాంతికుమార్, హెచ్ఓడీలు డాక్టర్ డి.శ్రీరాములు, డాక్టర్ అశోక్, డాక్టర్ పి.దినకర్, సీనియర్ అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఎస్టేట్ మేనేజర్ పిరియ రమేష్, పీడిలు ఎస్. లక్ష్మణమూర్తి. ఎన్‌సీసీ అండర్ ఆఫీసర్ టి.మురళీమోహన్, ఎన్.తేజేశ్వరి, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.